# వన్యప్రాణుల పరిరక్షణ అందరి బాధ్యత

ఆగిరిపల్లి మార్చి 3 ప్రభాతవార్త: ప్రజలలో పర్యావరణ సమతుల్యత పై అవగాహన పెరిగి వన్యప్రాణుల పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించగలిగినప్పుడు ప్రకృతిలో జీవ వైవిధ్యం పెరిగి జీవమనుగడ సాధ్యమవుతుందని గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ అన్నారు. మండలంలోని పోతవరప్పాడులో గాడ్సన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఔషధ మరియు సుగంధ మొక్కల బోర్డ్ సహకారంతో మంగళవారంనిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొనిప్రసంగించారు. ప్రకృతిలో ప్రతి జీవి జీవితం విలువైనదని, అడవులను, వన్యజాలాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని వన్యప్రాణుల యొక్క ప్రాధాన్యతపై ప్రసంగాలు, చిత్రపట ప్రదర్శనలు, అవగాహనా ర్యాలీలు, మానవహారం




నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా ప్రశ్నలు, పోటీలు నిర్వహించిపుస్తకాలు పంపిణీ చేశారు.

# మొక్కజొన్న పంటను పట్టిపీడిస్తున్న తెగుళ్లు

## - ఆందోళనలో రైతులు

ప్రభాతవార్త, చాట్రాయి : మొక్కజొన్న పంటను తెగుళ్లు పట్టిపీడిస్తుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. చాట్రాయి మండలంలో మొక్కజొన్న సాగు అధికంగా ఉండగా పంట పైకి పురుగు చేరి నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట పైనే ఆశలు పెట్టుకున్నా అన్నదాతలు తెగుళ్లు నివారించేందుకు నానా తండాలు పడుతున్నారు. పురుగు పడిన రెండు రోజులకే పంటను మొత్తం లేత ఆకులు తినేస్తూ మొక్క ఎదుగుదల లేకుండా చేస్తోందని రైతులు తెలియజేస్తున్నారు. చాట్రాయి మండలంలో ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి మొక్కజొన్న పంటకు ఉండటంతో రైతులు అనేక రకాలైన క్రిమిసంహారక మందులు పిచికారి చేస్తున్నారు. మంచు విపరీతంగా పడటం వల్ల తెగుళ్ళ కు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేయగా అన్ని తోటలలో తెగుళ్ళ వ్యాపిస్తుండటంతో ఎరువులు దుకాణాల వద్ద రైతులు క్యూ కడుతున్నారు. అప్పటికి మండల వ్యవసాయ అధికారి శివశంకర్ మండలంలో పలు గ్రామాలలో పర్యటించి తెగుళ్ళ నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి రైతులకు తెలియచెప్తున్నారు. వాతావరణం వల్లే పురుగు ఎక్కువగా ఉంటుందని రైతులు తెలియజేస్తున్నారు. మరో నెల రోజుల్లో పంట చేతికి వచ్చే పరిస్థితి ఉండగా తెగుళ్ళ పట్టిపీడించడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురుగుమందుల పిచికారి ఖర్చు రోజు రోజుకు పెరిగిపోతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# బంజారాల నూతన సంవత్సరం హోళి

టీ నర్సాపురం మార్చి 3 ప్రభాతవార్త బంజారా భజరంగీ భేరి ఆధ్వర్యంలో మండలంలోని టీ నర్సాపురం పంచాయతీ కృష్ణాపురం గ్రామంలోని సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద హోళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంజారా భజరంగీ భేరి సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ బంజారాల జీవితాల్లో హోళి పండుగ చాలా ముఖ్యమైనదని, సప్త వర్ణ జీవిత పండుగయే హోళి అని దీనిని బంజారాల నూతన సంవత్సరంగా ప్రభుత్వం గుర్తించాలి అని అన్నారు. మాజీ సర్పంచ్ జరభల పూర్ణయ్య నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లోని చెడు శక్తులను హోళి మంటల్లో దహనం చేసి, నూతన వెలుగులను జ్వలింపజేయడమే హోళి పండుగ అర్థం అని అన్నారు. సంఘ మండల నాయకులు భూక్యా భిగనాధం నాయక్ మాట్లాడుతూ హోళి రంగుల్లోని ఏడు రంగులు ప్రతి ఒక్కరి జీవితంలో నింపుకుని హరివిల్లులా మార్చుకోవాలని అన్నారు. భూక్యా పోతురాజు, కౌసల్య దంపతులు




భోగ్ బంధారో వెలిగించి హోళి వేడుకలు మొదలుపెట్టారు. అనంతరం రంగులు పులుముకుని బంజారా ఆటపాటలతో, నృత్యాలతో ఆనందంగా హోళి పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో జరబల చందా నాయక్, భూక్యా వెంకటి, జరభల చందోల,జరభల చింతామణి, భూక్యా భద్రమ్మ, ధరావత్ కిషోర్,ధరావత్ దివ్య, జరభల బాలాజీమొదలగువారు పాలుగొన్నారు.


# శ్రీ శోభనాచల వ్యాఘ్ర

## లక్ష్మీనరసింహ స్వామి ఆలయం మూసివేత

ఆగిరిపల్లి, మార్చి 3, (ప్రభాతవార్త)సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన ఆగిరిపల్లి శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయాన్ని మంగళవారం ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం ఉదయం ఆలయ ద్వారాలను మూసి వేయడం జరిగింది. గ్రహణం ప్రారంభానికి కొన్ని గంటల ముందుగానే ఆలయంలో రోజువారీ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు. స్థానిక శ్రీ గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం, మల్లికార్జున స్వామి వారి ఆలయం, శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారి ఆలయం, కనకదుర్గ ఆలయం, దుగ్గిరాల బాల రావమ్మ ఆలయం వేణుగోపాలస్వామి కోదండ రామాలయం శిరిడి సాయిబాబా ఆలయాలు మండలంలోని ఆలయాలు చంద్రగ్రహణాన్నిపురస్కరించుకొని మూసి వేయడం జరిగింది. ఆలయాలు సంప్రోక్షణల అనంతరం బుధవారం ఉదయం దర్శనం ఏర్పాటు చేయటం జరుగుతుంద ని ఆలయాల అర్చకులు తెలిపారు.



**రోటిలో నిలిచిన రోకలి.......** చంద్రగ్రహణ వేళ స్థానిక సరోజిని స్వగృహంలో రోటిలో రోకలి నిలబడటం జరిగింది. చంద్రగ్రహణం పూర్తయ్యే వరకు నిలబడిన రోకలి గ్రహణం పూర్తి అవగానే పడిపోవటం జరిగింది. శాస్త్రీయంగా చూస్తే రోకలి బరువు సమతల్యంతో ఉండటం వలన రోటిలోనిలబడే అవకాశం ఉందని కొందరు చెబుతున్నారు. గత పూర్వకాలం నుండి గ్రహణ సమయంలో రోకలి నిలబడటం జరుగుతుందని పెద్దలు తెలుపుతున్నారు. కొందరు శుభసూచికం అంటే మరి కొందరు సహజ సిద్ధమైన సంఘటనగా చూడాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు ఆరోగ్య పరీక్షలు

భీమవరం టౌన్, మార్చి 3 : ప్రభాతవార్త :అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారో త్సవాలను పురస్కరించుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉచిత ఆరో గ్య పరీక్షలు మరియు భారీ రక్తదాన శిబిరా లు నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆదేశాను సారం జిల్లా పోలీస్ శాఖ సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలను చేపట్టింది. ఈ వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా మహిళలు మరియు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆరోగ్య పరీక్షలు మరియు రక్తదాన శిబిరాలను నిర్వహించారు. మహిళా సాధికారత అంటే కేవలం చట్టాలపై అవగాహన మాత్రమే కాదని, వారి శారీరక ఆరోగ్యం మరియు క్షేమం కూడా ప్రధానమని ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నొక్కి చెప్పింది. జిల్లాలోని అన్ని ప్రధాన పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాల్లో నిపుణులైన వైద్య బృందాలచే మహిళలకు మరియు చిన్నారులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు, రక్తహీనత గుర్తింపు, గైనిక్ సమస్యలు మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులపై స్క్రీనింగ్ నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆపదలో



ఉన్న గర్భిణీలు మరియు బాలింతలకు అవసరమైన రక్తాన్ని అందించే లక్ష్యంతో పోలీస్ సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. హాజరైన మహిళలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పోక్సో చట్టం, మహిళా రక్షణ చట్టాలు మరియు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. ఏవైనా వేధింపులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైన ప్పుడు మహిళలు భయపడకుండా 112 లేదా 100 నంబర్లకు ఫోన్ చేయాలని, అలాగే ఆన్‌లైన్ మోసాల పట్ల 1930 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. మార్చి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగే ఈ వారోత్సవాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే కాకుండా, పోలీసులకు మరియు ప్రజలకు మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ చక్రస్నానం

అత్తిలి, మార్చి 3( ప్రభాతవార్త )అత్తిలి మండలం బల్లిపాడు గ్రామం లోని రుక్మిణి సత్యభామా సమేత మదనగోపాల స్వామివారి కల్యాణోత్సవాలు సందర్భంగా ఉదయం శ్రీ చక్ర స్నానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులతో మేళతాళాలతో వేదమంత్రాల మధ్య స్వామి వారి శ్రీ చక్రాన్ని ఆలయ సమీపంలో గల గోపాలస్వామి వారి చెరువులో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేశారు.

# బంజారాల

## నూతన సంవత్సరం హోళి



టీ నర్సాపురం మార్చి 3 ప్రభాతవార్త :బంజారా భజరంగీ భేరి ఆధ్వర్యంలో మండలంలోని టీ నర్సాపురం పంచాయతీ కృష్ణాపురం గ్రామంలోని సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద హోళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంజారా భజరంగీ భేరి సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ బంజారాల జీవితాల్లో హోళి పండుగ చాలా ముఖ్యమైనదని, సప్త వర్ణ జీవిత పండుగయే హోళి అని దీనిని బంజారాల నూతన సంవత్సరంగా ప్రభుత్వం గుర్తించాలి అని అన్నారు. మాజీ సర్పంచ్ జరభల పూర్ణయ్య నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లోని చెడు శక్తులను హోళి మంటల్లో దహనం చేసి, నూతన వెలుగులను జ్వలింపజేయడమే హోళి పండుగ అర్థం అని అన్నారు. సంఘ మండల నాయకులు భూక్యా భిగనాధం నాయక్ మాట్లాడుతూ హోళి రంగుల్లోని ఏడు రంగులు ప్రతి ఒక్కరి జీవితంలో నింపుకుని హరివిల్లులా మార్చుకోవాలని అన్నారు.భూక్యా పోతురాజు, కౌసల్య దంపతులు భోగ్ బంధారో వెలిగించి హోళి వేడుకలు మొదలుపెట్టారు. అనంతరం రంగులు పులుముకుని బంజారా ఆటపాటలతో, నృత్యాలతో ఆనందంగా హోళి పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో జరబల చందా నాయక్, భూక్యా వెంకటి, జరభల చందోల,జరభల చింతామణి, భూక్యా భద్రమ్మ, ధరావత్ కిషోర్,ధరావత్ దివ్య, జరభల బాలాజీమొదలగువారు పాలుగొన్నారు.


# రీ-సర్వే పేరుతో డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకురండి, ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, మార్చి 03, (ప్రభాతవార్త) :రీ-సర్వే పేరుతో రెవెన్యూ సిబ్బంది డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై చర్యలు తప్పవని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజలకు పిలుపు నిచ్చారు. మండలంలోని వంకా వారిగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రైతులకు మీ భూమి మీ హక్కు మీ హక్కు కార్యక్రమంలో భాగంగా జనసేన జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తోకలసి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజముద్ర తో కూడిన ఈ పాస్ పుస్తకాలు ఎంతో పారదర్శకమైనవి అని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం లాగా ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించకుండా రైతుకు అన్ని హక్కులు కల్పిస్తున్నామన్నారు. భూ యజమానులు మరణిస్తే వారి వారసులు పార్టిసిపేషన్ కోరుతూ దరఖాస్తు చేస్తే వారికి కూడా పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామన్నారు. ఈ పంచాయతీలో 140 పాస్ పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా పార్వతి, ఉప సర్పంచ్ య డ్లపల్లి శేషగిరి, తాసిల్దార్ బి వెంకటేశ్వరరావు, ఒక తహసిల్దార్ వెంకటేశ్వరరావు, నాలి శ్రీను, పసుపులేటి రాము తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి టెన్నిస్ బ్యాడ్మింటన్ పోటీలు

భీమవరం టౌన్, మార్చి 3 : ప్రభాతవార్త :భీమవరం పట్టణంలోని డిఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో మార్చి ఎనిమిదో తేదీన ఉదయం 9 గంటల నుండి జిల్లాస్థాయి టెన్నిస్ మరియు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్ మోహన్ దాన్ తెలియజేశారు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ ఉత్తర్వులననుసరించి శాప్ లీగ్స్ లో భాగంగా టెన్నిస్ ( మాస్టర్స్ ) (40 ఏళ్ల పైబడినవారు) పురుషుల సింగిల్స్ అండ్ డబుల్స్ మహిళల సింగిల్స్ అండ్ మిక్స్ డబుల్స్ టీం మరియు బ్యాడ్మింటన్ ( మాస్టర్స్ ) ( 35 ఏళ్ల పైబడినవారు ) పురుషులు సింగిల్స్ అండ్ డబుల్స్ మహిళలు సింగిల్స్ అండ్ మిక్స్ డబుల్స్ టీం (40 ఏళ్ల పైబడి) పోటీలు నిర్వహించ బడతాయన్నారు జిల్లా స్థాయిలో ఎంపికైన వారు 22 23 తేదీల్లో విజయనగరంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంప బడతారన్నారు. జిల్లాస్థాయి పోటిల్లో ఎంపికైన ( మాస్టర్స్ ) పురుషులు స్త్రీలు 14,15 తేదీల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్( మాస్టర్స్) పోటీలకు పంపబడతారు ఈపోటీల్లో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు ద్వారా శాప్ వెబ్సైట్ నందు రిజిస్టర్ కావాలన్నారు మరిన్ని వివరాలకు 96405 03679 నంబర్ లో సంప్రదించాలన్నారు.



# పది టాలెంటెడ్ విద్యార్థులకు బహుమతుల ప్రదానం

పెనుమంట్ర, మార్చి 03 (ప్రభాతవార్త): మండలంలోని మార్టేరు ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్త్ క్లాస్ విద్యార్థుల టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో వివేకానంద స్కూల్ మార్టేరు, విద్యార్థి స్కూల్ మార్టేరు, సంఘమిత్ర స్కూల్ మార్టేరు, ఎస్‌విజి హై స్కూల్ మార్టేరు, గర్ల్స్ హై స్కూల్ మార్టేరు, మాంటిస్సోరి స్కూల్ వల్లంపట్ల విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 70 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. టాలెంట్ టెస్ట్‌లో విజేతలు ఇలా ఉన్నారు: వై రేష్మ సాయి (శ్రీ మాంటిస్సోరి స్కూల్) – మొదటి స్థానం పి సహస్ర రాజ్యలక్ష్మి (విద్యార్థి స్కూల్) – రెండవ స్థానం జి రాచల్ (శ్రీ సంఘమిత్ర స్కూల్) – మూడవ స్థానం జి సంజిత (శ్రీ సంఘమిత్ర స్కూల్, మార్టేరు) – నాలుగవ స్థానం ఎం ఇంద్రకాంత్ రెడ్డి (విద్యార్థి స్కూల్) – ఐదవ స్థానం ఈ పరీక్షలో నలుగురు అమ్మాయిలు ప్రతిభ కనబరిచడం విశేషమని ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి తెలిపారు. విజేతలకు అవార్డులను ముఖ్య అతిథులుగా హాజరైన పోడూరు ఎస్సై కొవ్వూరి సుధాకర్ రెడ్డి, ట్రస్ట్ చీఫ్ ఖండవల్లి కిషోర్ తండ్రి ఖండవల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు రాబోయే టెన్త్ ఫైనల్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షిస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ జి రామారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కర్రీ మురళి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సోమరెడ్డి, మురళీకృష్ణ, సెక్రటరీ జి లక్ష్మణ్ రెడ్డి, పి.ఈ.టి పడాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అరెస్టు అన్యాయం




నరసాపురం ప్రభాతవార్త : రాష్ట్రంలో అంగన్వాడీలు తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం నిరంకుశంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బంధించడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ప్రభుత్వాన్నీ దుయ పట్టారు, విజయవాడలో అంగన్వాడీల పై జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంగన్వాడిలు మానవహారం నిర్వహించారు, ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, కనీస వేతనాలు ఇవ్వాలి, సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి, అక్రమ అరెస్టును ఖండించాలి అంటూ పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు,

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన కోరికలను పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న మహిళలపై ప్రభుత్వం దౌర్జన్యంగా పోలీసులను ఉపయోగించి అరెస్టు చేయించడం లాఠీలతో దాడి చేయడం ఇది నియంతృత్వానికి నిదర్శమని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు అంగన్వాడి న్యాయం కోరికలను పరిష్కరించాలన్నారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగనిచెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మీటింగ్లకు ఓ చోట జరుగుతుంటే మహిళలను చూడకుండా అంగనవాడి మహిళలపై ప్రభుత్వం దాడులు చేయటం అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్లో బంధించటం సిగ్గుచేటు అన్నారు తక్షణం అరెస్టు చేసిన అంగనవాడీలను విడుదల చేయాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి విజయలక్ష్మి శ్రీలక్ష్మి నీలిమ సిఐటియు నాయకులు కోడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నరసింహులని తెప్పోత్సవం

అత్తిలి,మార్చి3 ( ప్రభాతవార్త )అత్తిలి మండలం గుమ్మంపాడు గ్రామంలోని సుబ్రహ్మణ్యేశ్వర గోమహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణోత్సవాలు సందర్భంగా సోమవారం రాత్రి తెప్పోత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు. అందంగా అలంకరించిన తెప్ప పై స్వామివారి నుంచి ఉత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు స్వామివారి ప్రహరీ సేవ బ్యాండు వాయిద్యాలు, కోయ డాన్సులు, బేతాళ నృత్యాలు, బుట్ట బొమ్మలతో అందం గా నిర్వహించారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. తెప్పోత్సవాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు ఆలయ కమిటీ చైర్మన్ పులవర్తి గిరిజ, నరసింహ స్వామి ఉపాసకులు రవీంద్ర ఫణి గోపాల్, అర్చకుడు శ్రీహరి గోపాల్, పూర్ణిమ,




మలపాక విశ్వ భారతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

# ముతరాశిపాలెం రోడ్డుకు మహర్దశ

## - ఎన్నో ఏళ్ల తర్వాత రోడ్డు నిర్మాణం

## - మంత్రి చొరవతోనే అయిందన్న ఇజ్జిగాని

ప్రభాతవార్త చాట్రాయి : మండలంలో ఆరుగొలనుపేట గ్రామం నుండి పంట పొలాల మీదుగా ముతరాశిపాలెం వెళ్లే రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఎన్నో ఏళ్ల నుండి రైతులు ఈ రోడ్డు నిర్మాణం చేయాలని మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే కరువు కావడంతో రైతులు అష్ట కష్టాలు పడ్డారు. పొలాల్లో పండిన పంటను ఇంటికి తెచ్చుకోవాలని రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ప్రజల అవస్థలు చెప్పనలవి కాకుండా ఉండేవి. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు అవకాశం లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రోడ్డు పరిస్థితి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆరుగొలనుపేట మాజీ సర్పంచ్ ఇజ్జిగాని వెంకటేశ్వరరావు విన్నవించగా తక్షణమే మెటల్ రోడ్డు నిర్మాణానికి 30 లక్షలు నిధులు మంజూరు చేశారు. దీంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఆ ప్రాంత ప్రజలు మంత్రి పార్థసారథి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కావడం వల్ల ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలానికి వెళ్లేందుకు దగ్గర దారి అవుతుందని ప్రజలు తెలియజేస్తున్నారు.



**మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు: ఇజ్జిగాని**

రోడ్డు పరిస్థితిని ప్రజలు పడుతున్న ఇబ్బందులను మంత్రి పార్థసారధికి తెలియజేయడంతోనే స్పందించానని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ రహదారిలోనే వందలాది ఎకరాల్లో పంట భూములు ఉన్నాయని రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మండల అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని అభివృద్ధిపై ఆయన చూపిస్తున్న చొరవను ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతేకాకుండా ఆరుగొలనుపేట అనేక అభివృద్ధి పనులు చేసేందుకు మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చెప్పారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం

వేలేరుపాడు, మార్చి 3 ( ప్రభాత వార్త ): అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా 30 గంటల ధర్నా చేస్తున్న వేలాది మంది నిద్రిస్తుండగా ధర్నా చౌక్ లో అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం మండల కార్యదర్శి ధర్మాల రమేష్ తీవ్రంగా ఖండించారు. జీతాలు పెంచి న్యాయం చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాట తప్పి ఇప్పుడు వారిపైనే నిర్బంధానికి దిగడం దారుణమని రమేష్ విమర్శించారు . అరెస్టుచేసిన అంగన్వాడీలను నాయకులను విడుదల చేయాలని డిమాండు చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులతో వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల డిమాండును పరిష్కరించాలని రమేష్ కోరారు.



# క్యాన్సర్ పేసెంట్లకు ఉచిత పింఛన్లు

భీమవరం మర్చి 3ప్రభాతవార్త : సమాజ సేవ చేయడం ప్రతిఒక్కరి నైతిక బాధ్యత అని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్ అన్నారు. భీమవరం గునుపూడిలోని రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం రాజ్ ట్రస్ట్ సౌజన్యంతో 700 మంది దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, క్యాన్సర్ పేసెంట్లకు ఉచితంగా పింఛన్లు పంపిణీ చేశారు. సుందర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల నిరుపేదలకు క్రమం తప్పకుండ పింఛన్లు అందించడం గొప్ప విశేషమన్నారు. రాజ్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్పూర్తి దాయకమని అన్నారు. రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదవారికి సహకారం చేయడం ఎంతో సంతృప్తిని అందిస్తుందని, భగవత్ సేవ చేసినట్లేనని అన్నారు. ఆపదలో ఉన్నవారికి తోటివారికి సహాయం చేయడం మానవత్వమని అన్నారు. అనంతరం దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా



సుందర్ కుమార్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. 700 మందికి భోజనాలు అందించారు.

# డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమం ర్యాలీ

నూజివీడు,మార్చి 3 ప్రభాతవార్త : మాదక ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంగా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12వ తేదీన వైబ్రంట్స్ ఆఫ్ కలం ఆర్గనైజేషన్ నిర్వహించే దండి మార్చ్ 2.0 కార్యక్రమంలో , భాగంగా 100 మీటర్ల జాతీయ పతాకంతో జరిగే ర్యాలీ నీ విజయవంతం చేయాలని నియోజకవర్గ కోఆర్డినేటర్ కే . శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్రమంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో విద్యా, వైద్య , రవాణా , రెవిన్యూ , పోలీస్, ఎక్సైజ్ పలు శాఖల అధికారులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతరత్న , మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో దేశ యువత భవిష్యత్ కి ప్రతిభందకంగా మారిన మాదక ద్రవ్యాల పట్ల చైతన్యం కలిగించాలని, వైబ్రంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బలమైన కార్యాచరణను రూపొందించటం జరిగింది. మాదక ద్రవ్యాలను అరికట్టటం కోసం బలమైన ఉద్యమం చేయాలనే దృఢ సంకల్పం తో ఆనాడు స్వాతంత్ర్య సంగ్రామంలో జాతిపిత మహాత్మ గాంధీ దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించటం కోసం దండి మార్చ్ ని (ఉప్పు సత్యాగ్రహన్ని) నిర్వహించిన విషయం మనందరికి తెలిసినదే. ఆ మహాత్ముని బాటలో ఈనాడు దేశ ప్రజల్లో డ్రగ్స్ మహమ్మారి పట్ల చైతన్యం కలిగించాలనే ధ్యేయం తో దండి మార్చ్ 2.0 ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 100 మీటర్ల పొడవైనా జాతీయ పతాకంతో వేలాది మంది విద్యార్థులు , యువతతో ర్యాలీ , మాదక ద్రవ్యాల వ్యతిరేక పతిజ్ఞ చేసే కార్యక్రమం కూడా నిర్వహించబడుతుంది. నూజివీడు నియోజకవర్గం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు,పాల్గొనాలని కోరారు.